మీ గళం.. మా కలం...!

# నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ
విశేష ప్రజాధరణ పొందుతున్న
నమస్తే హైదరాబాద్
తెలుగు దినపత్రికకు
తెలంగాణ రాష్ట్రం లోని అన్ని
జిల్లా, మండల కేంద్రాలలో
విలేకరులు కావలెను

సీనియర్‌లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం
Ph: 93474 45050

రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :03 ఎడిటర్: గొడిశాల సోమయ్య మంగళవారం 28-05-2024 పేజీలు :4 వెల : 2రూ




**నమస్తే హైదరాబాద్ :** హైదరాబాద్, మే 27: ఇన్ని రోజులు ఏపీలోమాత్రమే కొత్త కొత్త పేర్లతో బీర్లను చూశారు.. ఇప్పుడు తెలంగాణలోనూకొత్త బీర్లు కిక్కు ఇచ్చేందుకు వచ్చేస్తున్నాయి. అతి త్వరలోనే కొత్త కొత్త పేర్లతో బీర్లు మార్కెట్‌లోకి రానున్నాయి. తాజాగా తెలంగాణ సర్కార్ సోమ్ డిస్టిల్లరీస్‌కు అనుమతి ఇచ్చింది. ఈ డిస్టిల్లరీస్ నుంచి పవర్ 1000, బ్లాక్ ఫోర్ట్, హంటర్, వుడ్ పీకర్ బీర్లు అందుబాటులోకి రానున్నాయి. దీంతో ఆయా కంపెనీల షేర్లు కొద్ది గంటల్లోనే 7 శాతం పతనమయ్యాయి. మరోవైపు తెలంగాణలో డిమాండ్ ఉన్న బీర్లు స్టాక్ దొకరడం లేదు. ఊరూ పేరు లేని బ్రాండ్లను వైన్స్ షాప్ నిర్వాహకులు అంటకడుతున్నారు. మొన్నటికి మొన్న కొత్త మద్యం విక్రయాలకు ఎవరూ అప్లై చేయలేదని మంత్రి జూపల్లి ప్రకటించారు. ఈ ప్రకటన వచ్చిన నాలుగు రోజులకే సోమ్ డిస్టిల్లరీస్‌కు అనుమతి ఇచ్చారు.విపక్షాల ఆరోపణలు.. రాష్ట్రంలో కొత్త మద్యం విక్రయాలపై విపక్ష బీఆర్ఎస్ నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో నకిలీ మద్యాన్ని ప్రవేశపెట్టి, ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతోందని బీఆర్ఎస్ నేత క్రిశాంక్ ఫైర్ అయ్యారు. తెలంగాణలో మద్యం అమ్మడానికి ఎవరికి అనుమతులు ఇవ్వలేదని ఓవైపు మంత్రి జూపల్లి ప్రకటించగా.. మరోవైపు సోమ్ డిస్టిల్లరీస్ అనే సంస్థ తెలంగాణలో కార్యకలాపాలు ప్రారంభిస్తున్నామని ప్రకటించిందన్నారు. మంత్రి జూపల్లి అబద్ధం చెప్పారా? లేక సీఎం రేవంత్ రెడ్డే మంత్రి తెలియకుండా డీల్ చేస్తున్నారా? అని ప్రశ్నించారు. తెలంగాణను ఆగం చేసే యోచనలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని క్రిశాంక్ ఫైర్ అయ్యారు.


## నేడు ఎమ్మెల్సీ కవిత బెయిల్ పిటిషన్ వాయిదా



**నమస్తే హైదరాబాద్ :** ఎమ్మెల్సీ కవిత బెయిల్ పిటిషన్‌ను ఢిల్లీ హైకోర్టు మంగళవారానికి వాయిదా వేసింది. సీబీఐ, ఈడీ కేసుల్లో దాఖలైన బెయిల్ పిటిషన్లపై జస్టిస్ స్వర్ణకాంత శర్మ మంగళవారం విచారణ చేపట్టనున్నారు. పిటిషన్‌లో కవిత బెయిల్‌తో పాటు అరెస్టు, డిమాండ్‌ను సైతం సవాల్ చేశారు. కవిత తరఫున న్యాయవాది విక్రమ్ చౌదరి వాదనలు వినిపించారు. అరెస్టు సమయంలో కేంద్ర దర్యాప్తు సంస్థలు చట్టాన్ని ఉల్లంఘించాయన్నారు. ఇప్పటికే ఈడీ, సీబీఐ కౌంటర్ అఫిడవిట్లను దాఖలు చేశాయి. రేపు మధ్యాహ్నం 12 గంటలకు కోర్టు విచారణ జరిపే అవకాశం ఉన్నది.కవిత తరఫు న్యాయవాది పలు కీలక విషయాలను న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లారు. ఆమెపై కఠిన చర్యలు తీసుకోబోమంటూ సుప్రీంకోర్టులో ఈడీ అండర్ టేకింగ్ ఇచ్చిందని.. కవిత వేసిన రిట్ పిటిషన్ సుప్రీంలో పెండింగ్‌లో ఉండడంతో విచారణ ముందుకు సాగడం లేదంటూ ఈడీ సుప్రీంకోర్టుకు లేఖ రాసిందని పేర్కొన్నారు. తాము ఇచ్చిన అండర్ టేకింగ్ తదుపరి వాయిదా వరకే అని అందులో స్పష్టం చేశారన్నారు. సుప్రీంకోర్టులో కేసు పెండింగులో ఉండగానే 41 (ఏ) ప్రకారం సమన్లు జారీ చేశారని న్యాయవాది విక్రమ్ చౌదరి పేర్కొన్నారు.

2లో

## ట్యాంక్ బండ్‌పై అదిరిపోనున్న తెలంగాణ రాష్ట్ర అవతరణ ఉత్సవాలు



**నమస్తే హైదరాబాద్ :** హైదరాబాద్: జూన్ 2న తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తెలిపారు. జూన్ 2న ఉదయం గన్‌పార్క్‌లోని అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ రాష్ట్ర సాధన అమరవీరులకు సీఎం రేవంత్ రెడ్డి నివాళులు అర్పించనున్నారని, అనంతరం సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించే కార్యక్రమంలో పాల్గొంటారని వెల్లడించారు. రాష్ట్ర అవతరణ దినోత్సవ ఏర్పాట్లపై డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ సచివాలయంలో వివిధ శాఖల కార్యదర్శులు, ఉన్నతాధికారులతో ఆమె సమీక్షా సమావేశం నిర్వహించారు. డీజీపీ రవిగుప్తా, ప్రభుత్వ ముఖ్య కార్యదర్శులు దాన కిషోర్, శైలజా రామయ్యర్, శ్రీనివాస రాజు, జీఏడీ కార్యదర్శి రఘునందన్ రావు తదితర అధికారులు సమావేశంలో పాల్గొన్నారు. పరేడ్ గ్రౌండ్‌లో జూన్ 2న ఉదయం రాష్ట్ర గీతాన్ని సీఎం రేవంత్ రెడ్డి ఆవిష్కరించడంతోపాటు ప్రజలను ఉద్దేశించి ప్రసంగించనున్నట్లు పేర్కొన్నారు. ట్యాంక్ బండ్‌పై సాయంత్రం 7గంటల నుంచి రాత్రి 9గంటల వరకు రాష్ట్రంలోని అన్ని కళారూపాలతో పెద్దఎత్తున కార్నివాల్ నిర్వహించనున్నట్టు సీఎస్ వివరించారు. శిక్షణ పొందుతున్న 5000మంది పోలీస్ అధికారులు బ్యాండ్ ప్రదర్శన ఇవ్వనున్నారని చెప్పారు. ట్యాంక్ బండ్‌పై దాదాపు

2లో

## అమెరికాలో రోడ్డు ప్రమాదం..



**నమస్తే హైదరాబాద్ :** ఇటీవల కాలంలో విదేశాల్లో చదువుతున్న భారతీయ విద్యార్థులు పలు ప్రమాదాలకు గురై మృత్యువాత పడుతున్నారు. తాజాగా అమెరికాలోని ఫ్లోరిడాలో భారతీయ యువతి చనిపోయింది. ఫ్లోరిడాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో సౌమ్య (25) మృతి చెందింది. యాదాద్రి జిల్లా యాదగిరిగుట్టలోని యాదగిరిపల్లికు చెందిన కోటేశ్వరరావు సిఆర్పిఎఫ్ జవాన్?గా పనిచేశాడు. యాదగిరిపల్లెలో చిన్న కిరాణా షాపు నడుపుకుంటూ కూతురు, కొడుకును చదివించారు. అల్లారుముద్దుగా పెంచుకున్న కూతురు సౌమ్య చదువులో చురుకుగా ఉండేది. రెండేళ్ల క్రితం అమెరికాలోని ఫ్లోరిడా అట్లాంటిక్ యూనివర్సిటీలో సౌమ్యకు ఎమ్మెస్?లో సీటు వచ్చింది. కూతురు చదువు కోసం కోటేశ్వరరావు అప్పులు చేసి అమెరికా పంపించాడు. ఎమ్మెస్ పూర్తి చేసిన సౌమ్య కన్సల్టెన్సీ ద్వారా జాబ్ సెర్చింగ్ చేస్తోంది. నిన్న కూరగాయల కోసం బయటికి వెళ్లిన సౌమ్యను వెనక నుంచి వచ్చిన కారు ఢీ కొట్టింది. దీంతో సౌమ్య అక్కడికక్కడే మృతి చెందింది.సౌమ్య మృతి వార్తతో యాదగిరి పల్లెలో విషాదం నెలకొంది. కూతురు మృతితో తల్లిదండ్రులు కన్నీరు మున్నీరుగా వినిపిస్తున్నారు. ఈనెల 11వ తేదీన 25వ బర్త్ డే ను సౌమ్య జరుపుకుందని తండ్రి కోటేశ్వరావు చెబుతున్నారు. ఈ బర్త్ డే వేడుకల కోసం ఇండియా నుండి బట్టలు పంపానని చెబుతున్నాడు. ఉన్నత చదువుల కోసం వెళ్లిన తన కూతురు విగతజీవిగా మారిందని కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నాడు. ఆమె డెడ్ బాడీని వీలైనంత త్వరగా భారత్?కు తీసుకురావాలని ప్రభుత్వ పెద్దలను తల్లిదండ్రులు కోరుతున్నారు.

## యువతలో పెరుగుతున్న క్యాన్సర్.




**నమస్తే హైదరాబాద్ :** దేశంలోని యువతలో క్యాన్సర్ బాధితులు పెరుగుతున్నాయని క్యాన్సర్ ముక్త్ భారత్ ఫౌండేషన్ సర్వే వెల్లడించింది. క్యాన్సర్ చికిత్స గురించి తెలుసుకోవడానికి తమ హెల్ప్ లైన్ నెంబర్ 935520202 కు విపరీతమైన కాల్స్ వస్తున్నట్లు తెలిపింది. మార్చి ఒకటి నుంచి మే 15 వరకు 1368 కాల్స్ వచ్చాయని తెలిపింది. వారిలో 40 సంవత్సరాలలోపు వయసు ఉన్న వారు 20 శాతం ఉన్నారని సర్వే తెలిపింది. 40 సంవత్సరాల లోపు వారిలో 60 శాతం మంది పురుషులు ఉండగా.. క్యాన్సర్ ముక్త్ భారత్ ఫౌండేషన్కు ఫోన్ చేసిన వారిలో 26% మంది తల, మెడ క్యాన్సర్?కు సంబంధించిన వారు, 16% మంది గ్యాస్ట్రో ఇండస్ట్రినల్ క్యాన్సర్?తో బాధపడుతూ ఉన్నారు. మరో 15% మంది బ్రెస్ట్ క్యాన్సర్, 9 శాతం మంది బ్లడ్ క్యాన్సర్?తో బాధపడుతున్నారని సర్వే వెల్లడించింది. అయితే హైదరాబాదు నుంచి అత్యధిక కాల్స్ హెల్ప్ లైన్ సెంటర్?కి వెళ్లినట్లుగా చెప్తున్నారు సర్వే అధికారులు. తర్వాత మీరు మీరట్, ముంబై, ఢిల్లీ తర్వాత స్థానాలలో ఉన్నాయి. క్యాన్సర్?పై ఉచిత సలహాలు సూచనలు ఇవ్వడానికి కొంతమంది ఆంకాలజిస్టులో హెల్ప్ లైన్ నెంబర్?ను ప్రవేశపెట్టారు. సోమవారం నుంచి శనివారం వరకు ఉదయం 10 నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు ఆ నెంబరు పనిచేస్తుంది. అయితే క్యాన్సర్ బాధితుల్లో ఆ నెంబర్కు ఫోన్ చేసి ప్రముఖ ఆంకాలజిస్టతో

2లో

## రాష్ట్ర అధికార చిహ్నంలో మార్పులు.. సీఎం రేవంత్ కసరత్తు..



**నమస్తే హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్ర అధికారిక చిహ్నంపై చిత్రకారులు రుద్ర రాజేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చర్చించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ పలు నమూనాలను పరిశీలించారు. తుది నమూనాపై సీఎం పలు సూచనలు చేశారు. ఇప్పటికే తెలంగాణ కోడ్ టీఎస్ స్థానంలో టీజీని తీసుకొచ్చారు. టీఎస్ స్థానంలో టీజీని అమలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన సంగతి తెలిసిందే.ఈ నేపథ్యంలో, అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థలు, ఏజెన్సీలు, స్వయంప్రతిపత్త సంస్థలు, కార్పొరేషన్లు, వెబ్‌సైట్‌లు, ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌లు, ఇతర

2లో

# నేడు ఎమ్మెల్సీ కవిత బెయిల్ పిటిషన్ వాయిదా

సీఆర్‌పీసీ 161 ప్రకారం.. నోటీసులు ఇచ్చారని.. ఆ తర్వాత 41 (ఏ)కు ఎందుకు మారారో తెలియదని.. సుప్రీంలో విచారణ సమయంలోనే ఈడీ బృందం కవిత ఇంట్లో ఉందన్నారు. అదే రోజు ఆమెను అదుపులోకి తీసుకుంటున్నట్లు ప్రకటించిందన్నారు. జ్యుడీషియల్ కస్టడీలో ఉండగానే కవితను ప్రశ్నించాలంటూ సీబీఐ పిటిషన్ వేసిందని.. ఆ పిటిషన్‌ను న్యాయస్థానం అంగీకరించిందని.. కానీ, దీని గురించి కవితకు మాత్రం ఎలాంటి సమాచారం లేదన్నారు. సీఆర్‌పీసీ నిబంధనల ప్రకారం సీబీఐ ప్రశ్నించాలంటే కవిత వాదన కూడా పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుందన్నారు. కనీసం అరెస్ట్ వారెంట్ కూడా లేకుండానే సీబీఐ అరెస్టు చేసిందని పేర్కొంది. పిటిషన్లపై మంగళవారం కౌంటర్ వాదనలను వినిపించనున్నట్లు న్యాయస్థానానికి ఈడీ చెప్పింది.

## రాష్ట్ర అధికార చిహ్నంలో మార్పులు.. సీఎం రేవంత్ కసరత్తు..

అధికారిక కమ్యూనికేషన్‌లు కూడా టీఎస్‌కు బదులుగా తెలంగాణ కోడ్‌ను టీజీగా ఉపయోగిస్తున్నాయి. లెటర్‌హెడ్‌ల నివేదికలు, నోటిఫికేషన్‌లు, అధికారిక వెబ్‌సైట్‌లు, ఆన్‌లైన్ బయోస్ మరియు ఇతర అధికారిక వెబ్‌సైట్‌లు ఆన్‌లైన్ బయోస్‌లో %ు+%గా మార్చబడ్డాయి. అయితే రాష్ట్ర అధికారిక చిహ్నాన్ని మార్చవద్దని పలువురు రాజకీయ నేతలు, మేధావులు రాష్ట్ర ప్రభుత్వానికి విన్నవించినా రేవంత్ మొగ్గు చూపారు.

## ట్యాంక్ బండ్‌పై అదిరిపోనున్న తెలంగాణ రాష్ట్ర అవతరణ ఉత్సవాలు

80స్టాళ్లను ఏర్పాటు చేసి హస్త కళలు, చేనేత, స్వయం సహాయక బృందాలు తయారు చేసిన పలు వస్తువులలతోపాటు నగరంలోని పేరొందిన హెూటళ్లచే ఫుడ్‌స్టాళ్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. పిల్లల కోసం పలు క్రీడలతో కూడిన వినోదశాలలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సాంస్కృతిక ప్రదర్శనల అనంతరం ఆకర్షణీయమైన బాణసంచా ప్రదర్శన, లేజర్ షో ఉంటుందన్నారు. ట్యాంక్ బండ్‌పై పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరయ్యే అవకాశమున్నందున వారికి ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేయాలని సమీక్షలో సంబంధిత అధికారులను ఆదేశించారు

## యువతలో పెరుగుతున్న క్యాన్సర్.

మాట్లాడుతూ వివరాలు అడిగి తెలుసుకుంటున్నారు బాధితులు. క్యాన్సర్ చికిత్స?కు సంబంధించినటువంటి సందేహాలు అంతేకాకుండా వీడియో కాల్ రూపంలో కూడా తమ సందేహాలను అడిగి తెలుసుకుంటున్నారు క్యాన్సర్ బాధితులు.

## పాఠ్యపుస్తకాలను పాఠశాలలో విక్రయిస్తున్న స్కూల్ పై చర్యలు తీసుకోవాలి.


:వర్కల శివకిశోర్ గౌడ్



మేడిపల్లి (నమస్తే హైదరాబాద్): జీవో నెం. 1ను ఉల్లంగిసస్తూ పాఠశాల పేరుతో ముద్రించిన పాఠ్యపుస్తకాలను పాఠశాలలో విక్రయిస్తున్న మేడిపల్లి మండల్ లో ప్రైవేట్ స్కూల్ పై చర్యలు తీసుకోవాలని, యువజన నాయకుడు వర్కల శివకిశోర్ గౌడ్ అన్నారు.

ఈ సందర్భంగా వర్కల శివ గౌడ్ మాట్లాడుతూ జీవో నెం. 1లో స్పష్టంగా విద్యాశాఖ అనేక నియమ నిబంధనలను పొందుపరిచిందని, ప్రధానంగా ఫీజులు, పాఠ్యపుస్తకాలు, స్కూల్ యూనిఫామ్, టై, బెల్ట్ వంటి అంశాలను నిశితంగా పొందుపరిచారని అన్నారు. ఏ ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో కూడా ఆయా పాఠశాలలకు సంబంధించిన పేరుతో ముద్రించిన పాఠ్యపుస్తకాలను, ఇతర వస్తువులను పాఠశాల ఆవరణలో విక్రయాలు చేయరాదని స్పష్టంగా అదేశాలున్నాయన్నారు. కానీ ఆ ఆదేశాలను భేఖాతరు చేస్తూ. ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో వేలాది రూపాయలు ఫీజుల రూపంలో విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి వసూళ్లు చేస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వం ఫీజుల నియంత్రణ చట్టాన్ని రూపొందించి, అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. మేడ్చల్ జిల్లా విద్యాశాఖ అధికారులు జిల్లా వ్యాప్తంగా తక్షణమే అన్ని పాఠశాలల్లో తనికీలు చేపట్టాలని, నిబంధనలను ఉల్లంగిస్తున్న విద్యాసంస్థల పై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు..

## ఓటు హక్కు వినియోగించుకున్న కాంగ్రెస్ నాయకులు



నమస్తే హైదరాబాద్ (పాలకుర్తి ప్రతినిధి): వరంగల్, ఖమ్మం, నల్గొండ ఎమ్మెల్సీ(పట్టభద్రుల )పాలకుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పోలింగ్ బూత్‌లో ఓటు వేసిన రాష్ట్ర ఓబిసి కార్యదర్శి పులి గణేష్ గౌడ్, సలేంద్ర శ్రీనివాస్, అనుముల కుమార్, కోల వేణు తదితరులు పాల్గొన్నారు.

# సమద్ కుటుంబాన్ని పరామర్శించిన కార్పొరేటర్ శ్రీ రాగం నాగేందర్ యాదవ్





శేరిలింగంపల్లి(నమస్తే హైదరాబాద్): శేరిలింగంపల్లి నియోజకవర్గం ఓల్డ్ హాఫిజ్ పేట్ లోగల సాయి నగర్ లో భారీ వర్షానికి ఓ ఇంటి మూడో అంతస్తులో గాలి వానకు రేకుల షెడ్డు ఎగిరిపోయి ఇటుకలు పడి మూడేళ్ల చిన్నారి సమద్ మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, శేరిలింగంపల్లి శాసనసభ్యులు అరేఖపూడి గాంధీ, మియాపూర్ కార్పొరేటట్ ఉప్పలపాటి శ్రీకాంత్, హాఫిజ్ పేట్ డివిజన్ ప్రెసిడెంట్ బాలింగ్ గౌతమ్ గౌడ్ గార్లతో కలిసి బాధిత కుటుంబాన్ని పరామర్శించి, లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందించారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే బాధిత కుటుంబానికి రూ. 10 లక్షల ఆర్థిక సహాయం చేయాలని డిమాండ్ చేశారు. రానున్న వర్షా కాలం ను దృష్టిలో పెట్టుకుని ఇలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా తగిన చర్యలు చేపట్టాలని ప్రభుత్వనికి విన్నవించారు.

## కోలాహలంగా జరిగిన సంకష్టహర చతుర్థి వేడుకలు



నమస్తే హైదరాబాద్ హన్మకొండ ప్రతినిధి తెలంగాణ గణపతిగా భాషలుతున్న కాజీపేట స్వయంభు శ్రీ శ్వేతార్క మూల గణపతి దేవాలయ దివ్య క్షేత్రంలో సంకష్టహర చతుర్ధిని పురస్కరించుకొని దేవాలయంలో రాత్రి 10:30 వరకు పూజలు నిర్వహించగా భక్తుల కోలాహలం అధిక సంఖ్యలో తాకిడి ఉండగా ఘనంగా స్వామివారికి చూత ఫలాభిషేకం అనగా మామిడి పండ్ల రసంతో అభిషేకం చేసుకొని అనంతరం నెయ్యితో అభిషేకం చేసుకోవడం జరిగింది ఈ అభిషేక కార్యక్రమ నీ చూడడానికి భక్తులు సుదూర ప్రాంతాల నుండి తరలివచ్చి ఆ అభిషేక కతువు చూసి జై గణేష్ అనే నామస్పనతో దేవాలయం మారి మోగిపోయినది అభిషేక అనంతరం దేవాలయ ఉత్సవమూర్తులను పురవీధుల్లో ఊరేగించి అనంతరం అలంకరణ సప్త హారతి భజన తీర్థ ప్రసాద వితరణ మహా అన్నదానం నిర్వహించడం జరిగింది అని దేవాలయ వ్యవస్థాపక చైర్మన్ అయినవోలు వెంకటేశ్వర శర్మ తెలిపారు ఈ పూజా కార్యక్రమంలో దేవాలయ వైదిక కార్యక్రమాలు అయినవోలు రాధాకృష్ణశర్మ మరియు దేవాలయ పరిపాలన వివాహకులు అయినవోలు సాయి కృష్ణ శర్మ మరియు దేవాలయ అర్చక బృందం మరియు కార్యకర్తలు సీనమ్మ ఉమాదేవి రాధా అనురాధ అరుణ జయమ్మ మేఘన నాగమణి సువర్ణ వెంకట సాయి తేజ పాక పవన్ సాత్విక్ చందు భాస్కరరావు అమర్నాథ్ వీరేందర్ పాల్గొన్నారు

## ఎమ్మెల్సీపోలింగ్ బూతులను సందర్శించిన కార్పొరేటర్ లు జక్కుల విజయశ్రీ రాజాలి

నమస్తే హైదరాబాద్ (హన్మకొండ ప్రతినిధి): సోమవారం వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయినిబిరాజేందర్ రెడ్డి నాయకత్వంలో ఎమ్మెల్సీ పట్టబద్రుల ఎన్నికల్లో భాగంగా కాజీపేట పట్టణానికి సంబంధించిన (ఐదు5) డివిజన్ ల పోలింగ్ బూత్ కేంద్రాలను సందర్శించడం జరిగింది.. ఈ సందర్భంగా కార్పొరేటర్ జక్కుల రవీందర్ మాట్లాడుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న గారికి ఒకటో ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని, ఒక మేధావి మౌనం సమాజంలో ఎన్నో అనర్థాలకు దారితీస్తుంది, అందులోనూ ఈఎన్నిక ప్రత్యేకంగా పట్టభద్రులదే కాబట్టి 100% వందశాతం ఓటింగ్గే లక్ష్యంగా ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని, సుధూరు ప్రాంతాల నుండి వచ్చేవాళ్లంతా సకాలంలో చేరుకొని ప్రశాంతంగా ఓటింగ్లో పాల్గొనాలని ఈ సందర్భంగా తెలియజేశారు...ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ రియాజ్ అబూబక్ర్ 61వ డివిజన్ కార్పొరేటర్ ఎలకంటి రాముల రాంబాబు, సిరిల్ లారెన్స్, కాసర్ల నాగేష్, బర్లబిరాజ్‌బికుమార్, రఫీ, బొంద్యాలు, కరుణాకర్ డివిజన్ అధ్యక్షులు, 47, 48, 61, 62, 63, డివిజన్ లా నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు



## ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన సిపి

నమస్తే హైదరాబాద్ (హన్మకొండ ప్రతినిధి): ఉమ్మడి వరంగల్ ఖమ్మం నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ కి నేడు జరుగుతున్న ఎన్నికల పోలింగ్ కేంద్రాలను వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ ఆత్మకూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ఏర్పాటు చేసిన పోలింగ్ తో పాటు మట్టేవాడ, హనుమకొండ పోలీస్ స్టేషన్ల పరిధిలోని ఇస్లామియా కాలేజీ, కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కళాశాల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను పోలీస్ కమిషనర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాల్లో పోలీస్ బందోబస్తూ తో పాటు పోలింగ్ జరుగుతున్న తీరును పోలీస్ కమిషనర్ స్థానిక పోలీస్ అధికారులతో పాటు, పోలింగ్ కేంద్రం ఎన్నికల అధికారిని అడిగి తెలుసుకున్నారు.



# తిరుమలగిరిలో ఎమ్మెల్సీ ఓటు హక్కును వినియోగించుకున్నమాజీ ఎమ్మెల్యే



నమస్తే హైదరాబాద్ (తిరుమలగిరిహొ): వరంగల్, నల్గొండ, ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల సందర్భంగా తిరుమలగిరి మండల కేంద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఎన్నికల కేంద్రం 449 బూత్ నెంబర్ లో తుంగతుర్తి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ సతీమణి గాదరి కమల తో పాటు బిఆర్ఎస్ నాయకులు వారి ఓట్లను వినియోగించుకున్నారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు అనేది ఆయుధమని, పట్టభద్రులు వారి విలువైన ఓటును సకాలంలో వినియోగించుకోవాలన్నారు.అసెంబ్లీలో ఏకపక్ష నిర్ణయాలు జరిగితే వాటిని ప్రశ్నించే విధంగా మేధావి వర్గానికి సంబంధించి శాసనమండలినిహొ ఏర్పాటు చేసి శాసనమండలిలో పొరపాట్లను సవరించడానికి, ప్రభుత్వాలు చేసేటటువంటి ఏకపక్ష నిర్ణయాలు ప్రజలకు అనుకూలంగా కాకుండా వ్యతిరేకంగా చట్టాలు చేసినప్పుడు ప్రశ్నించే గొంతుక ఉండటానికిహొ సరైన నాయకుడు ఉండాలని అన్నారు. విద్యావంతులచే ఎన్నిక కాబడిన వారు పెద్దల సభలో ప్రశ్నించడానికిహొ ఎవరైతే నిజాయితీగా పని చేస్తూ మేధా వర్గానికి సంబంధించి మన పక్షాన కొట్లాడగలరో వారికి ఓటు వేసి శాసనమండలికి పంపేహొ విధంగా పట్టభద్రులు ఆలోచించి ఓటు వేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వారి వెంట మండల పార్టీ అధ్యక్షులు సంకేపల్లి రఘునందన్ రెడ్డి వారి సతీమణి, మాజీ మార్కెట్ చైర్మన్ కొమ్మినేని స్రవంతి సతీష్ కుమార్, నాయకులు దూపటి రవీందర్, కల్లెట్లపల్లి శోభన్ బాబు, మాజీ గ్రంథాలయ చైర్మన్ మోడెపుహొ సురేందర్, తెడ్డు భాస్కర్, నాని, త్రిశూల్, ఆనగందుల మల్లేష్, తదితర బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పట్టభద్రులు ఓటు హక్కును వినియోగించుకోవాలి



నమస్తే హైద్రాబాద్ తిరుమలగిరివరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రులహొ ఎమ్మెల్సీ ఉప ఎన్నికహొ పోలింగ్ ఉదయం 8 గంటలకు ప్రారంభమై సాయంత్రం 4 గంటల వరకు ప్రశాంతంగా కొనసాగింది. ఈ మేరకు తిరుమలగిరి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలహొ బూత్ నెంబర్ 449 గల పోలింగ్ కేంద్రాన్ని ఎమ్మెల్యే మందుల సామేలు పరిశీలించారు. పోలింగ్ సజావుగా జరిపించాలని అధికారులకు సూచించారు.అనంతరం మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు అనేది ఆయుధం అని, పట్టభద్రులందరూ చైతన్యవంతులని, ఆలోచించి విధిగాహొఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్సోజు నరేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ జిమ్మిలాల్, జిల్లా నాయకులు సుంకరి జనార్ధన్, మీడియా ఇన్చార్జి కందుకూరి లక్ష్మయ్య, ఎన్ఎస్యుఐ జిల్లా అధ్యక్షులు కందుకూరి అంబేద్కర్, పట్టణ అధ్యక్షులు పేరాల వీరేష్, నాయకులు శాగంటి రాములు, సతీష్ గౌడ్ గిలకత్తుల రాము గౌడ్, రాపాక సోమేశ్, పత్తేపురం సుధాకర్, దాచేపల్లి వెంకన్న,హొ హీరూ నాయక్, దుండగుల యాదగిరి తదితర కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.హొ

# జూన్ 2 వరకే.. ఇటు సీఎం రేవంత్ ఆదేశాలు..



నమస్తే హైదరాబాద్ : ఆంధ్రప్రదేశ్ %-% తెలంగాణ రాష్ట్ర విభజన జరిగి పదేళ్లు కావస్తోంది. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టంలో తెలిపినట్లు పదేళ్లకు మించకుండా ఉమ్మడి రాజధానిగా హైదరాబాద్ ఉండాలన్న గడువు జూన్ 2తో ముగియనుంది. 2 జూన్ 2024 నుంచి హైదరాబాద్ తెలంగాణకు మాత్రమే రాజధానిగా ఉంటుంది. 2014లో ఆంధ్రప్రేశ్ రాష్ట్ర విభజన జరిగినా.. ఏపీ, తెలంగాణ మధ్య ఆస్తుల పంపిణీ ఇంకా పూర్తి కాలేదు. విభజన సమయంలో ఇచ్చిన హామీలు సైతం పూర్తిగా అమలు కాలేదు.. ఈ నేపథ్యంలో ఇరు రాష్ట్రాల మధ్య భిన్నమైన వాదనలు తెరపైకి వస్తున్నాయి.

ఏపీ నేతల డిమాండ్..

తెలుగు రాష్ట్రాల మధ్య పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రాధాన్యమివ్వడంతో.. హైదరాబాద్‌ను ఉమ్మడి రాజధానిగా కొనసాగించాలని ఏపీకి చెందిన కొందరు నేతలు కేంద్రంపై ఒత్తిడి పెంచారు. హైదరాబాద్‌ను తెలుగు రాష్ట్రాలకు ఉమ్మడి రాజధానిగా ఉంచే నిబంధనను ఏపీ ప్రభుత్వం ఖరారు చేసే వరకు కేంద్రం జోక్యం చేసుకోవాలని, దానిని పొడిగించాలని మాజీ ఐపీఎస్ అధికారి, భారత్ నేషనల్ పార్టీ వ్యవస్థాపకుడు వీవీ లక్ష్మీనారాయణ కేంద్రాన్ని కోరారు. అలాగే, రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కూడా ఒప్పించాలని ఏపీలోని ఇతర పార్టీలను లక్ష్మీనారాయణ కోరారు. 2034 వరకు ఉమ్మడి రాజధానిగా హైదరాబాద్‌ను ఉంచాలని ఏపీ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కొలనుకొండ శివాజీ ఇటీవల డిమాండ్ చేసిన విషయం తెలిసిందే..

సీఎం రేవంత్ కీలక ఆదేశాలు.. కాగా.. హైదరాబాద్ ఉమ్మడి రాజధానిగా గడవు ముగుస్తున్న నేపథ్యంలో తెలంగాణలో ఏపీ ప్రభుత్వ ఆధీనంలో ఉన్న అన్ని భవనాలను స్వాధీనం చేసుకోవాలని, ఇరు రాష్ట్రాల మధ్య పెండింగ్‌లో ఉన్న ఆస్తుల పంపకాలపై సమగ్ర నివేదిక రూపొందించాలని ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించిన విషయం తెలిసిందే.. ఈ నేపథ్యంలో ఏపీకి చెందిన పలువురు నేతలనుంచి ఉమ్మడి రాజధానిగా హైదరాబాద్ ను మరింత కాలం పెంచాలన్న డిమాండ్ వినిపిస్తుండటంతో కేంద్రం నిర్ణయం ఎలాఉండనుంది అనేది ఆసక్తికరంగా మారింది.

# కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీకి తప్పిన ప్రమాదం!



నమస్తే హైదరాబాద్ : పాలిగంజ్, మే 27: కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి సోమవారం (మే 27) పెను ప్రమాదం తప్పింది. బీహార్‌లోని పాలిగంజ్‌లో ఇండియా బ్లాక్ ర్యాలీ కోసం నిర్మించిన వేదిక ఒక్కసారిగా కుప్పకూలింది. అదే సమయంలో వేదికపై కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ, ఆర్జేడీ నాయకులు తేజస్వి యాదవ్, %=జీణ% అధ్యక్షుడు లాలూ ప్రసాద్ కుమార్తె మిసా భారతి ఉన్నారు. వేదికపై రాహుల్ గాంధీ నిలబడి ఉన్న చోట స్టేజ్ నేలపైకి కూలబడింది. ఆ సమయంలో రాహుల్ గాంధీ కొంతసేపు బ్యాలెన్స్ కోల్పోయారు. ఘటన జరిగినప్పుడు మిసా భారతి రాహుల్ గాంధీ చేయి పట్టుకుని ఆయనను బ్యాలెన్స్ చేశారు. వెంటనే భద్రతా సిబ్బంది తనను దిగిపోవాలని కోరినప్పటికీ, రాహుల్ వారికి భరోసా ఇచ్చి ర్యాలీని కొనసాగించారు. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది.బీహార్‌లో ప్రధాని మోదీ బ్యాక్-టు-బ్యాక్ ఎన్నికల ర్యాలీలను ఉద్దేశించి సభలో రాహుల్ మాట్లాడుతూ.. నరేంద్ర మోదీ మళ్లీ ప్రధాని కాలేరని, దేశవ్యాప్తంగా భారత కూటమికి బలమైన మద్దతు ఉందంటూ ధీమా వ్యక్తం చేశారు. భారత కూటమి అధికారంలోకి వస్తే అగ్నిపథ్ పథకాన్ని రద్దు చేస్తామని ఆయన పునరుద్ఘాటించారు. 2022లో మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పథకంలో 'అగ్నివీర్స్' అని పిలవబడే యువ సైనికులను నాలుగు సంవత్సరాల కాంట్రాక్టు ప్రాతిపదికన నియమించుకుని, 75% మంది ప్రామాణిక సైనిక ప్రయోజనాలు లేకుండా పదవీ విరమణ చేస్తున్నారు. భారత కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన తర్వాత అగ్నిపథ్ పథకాన్ని తొలగిస్తుందని' రాహుల్ అన్నారు.

# ఓటు హక్కు వినియోగించుకున్న సద్దాం హుస్సేన్ దంపతులు



ధర్మసాగర్ (నమస్తే హైదరాబాద్ ):వరంగల్ , ఖమ్మం ,నల్గొండ నియోజకవర్గ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల నేపథ్యంలో వేలేరు మాజీ ఉపసర్పంచ్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సద్దాంహుస్సేన్ దంపతులు తమ ఓటు హక్కును వేలేరులోని జెడ్ పీ ఎస్ ఎస్ హై స్కూల్ లో వినియోగించుకున్నారు ప్రజలకు సేవ చేసే సరైన నాయకుని ఎన్నుకోవాలని కోరారు.పట్టభద్రులు అందరూ విధిగా తమ ఓటు హక్కును వినియోంచుకోవాలని సూచించారు.

# ఓటు హక్కు వినియోగించుకున్న బూడిద భవ్య శ్రీ -రాజు గౌడ్ దంపతులు



ఆత్మకూర్ : తెలంగాణ రాష్ట్ర ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి నల్గొండ వరంగల్ ఖమ్మం పట్టభద్రుల ఉప ఎన్నికల్లో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూర్ (ఎం)మండలం లో పల్లె పహాడ్ గ్రామ వాస్తవ్యులైన బూడిద భవ్య శ్రీ - రాజు గౌడ్ మరియు కుసుమణి మమత -శ్రీనివాస్ మరియు ఆలంశెట్టి మమత - వెంకటేష్ ఓటు హక్కు వినియోగించుకొని , పట్టభద్రుల ఎన్నికలకు అర్హులైన ప్రతి ఒక్కరిని ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు.

# ఎమ్మెల్సీఓటు హక్కును వినియోగించుకున్న జెడ్పిటిసి పల్ల భార్గవి సుందర్ రాంరెడ్డి



దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్): వరంగల్ ఖమ్మం నల్లగొండ పట్ట బద్రుల ఎమ్మెల్సీ ఉపఎన్నికల్లో దేవరుప్పుల మండలంలోని కామారెడ్డి గూడెం ప్రభుత్వ పాఠశాలలో ఎమ్మెల్సీ ఓటు హక్కును వినియోగించుకున్న మండల జెడ్పిటిసి పల్ల భార్గవి సుందర్ రాంరెడ్డి, కడవెండి గ్రామ బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు తాటిపల్లి మహేష్, నల్లకుంట తండా మాజీ సర్పంచ్ బానోతు రాజన్న ఆయన సతీమణి ఓటు హక్కును వినించుకున్నారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. వరంగల్ ఖమ్మం నల్లగొండ నియోజకవర్గ పట్ట భద్ర ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో బి ఆర్ఎస్ పార్టీ ఘనవిజయం సాధిస్తుందని అన్నారు,


# హెటిరో ల్యాబ్స్‌లో అగ్నిప్రమాదం.. !

నమస్తే హైదరాబాద్ : సంగారెడ్డి జిల్లా గడ్డిపోతారం వద్ద గల ప్రముఖ ఫార్మా కంపెనీ హెటిరో ల్యాబ్స్‌లో సోమవారం మధ్యాహ్నం మూడు గంటలకు భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకున్నది. ఎటువంటి ప్రాణ నష్టం జరుగలేదని తెలుస్తున్నది. అయితే కంపెనీకి భారీగా నష్టం జరిగినట్లు అధికార వర్గాల కథనం.ఇక ల్యాబ్ నుంచి భారీగా మంటలు ఎగసి పడుతుండటంతో పరిసర ప్రాంతాల్లో దట్టమైన పొగ అలముకున్నది. ఒక్కసారిగా మంటలు ఎగసి పడుతుండటంతో స్థానికులు భయభ్రాంతులకు గురయ్యారు. ఈ సమాచారం తెలిసి వెంటనే అక్కడికి చేరుకున్న అగ్ని మాపక దళ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని నాలుగు ఫైరింజన్లతో మంటలు ఆర్పివేయడానికి ప్రయత్నిస్తున్నారు. మరోవైపు, హెటిరో ల్యాబ్స్ యాజమాన్యం కూడా సొంత అగ్ని మాపక వ్యవస్థలతో మంటలు ఆర్పివేసేందుకు ప్రయత్నించారు. అయితే, హెటిరో ల్యాబ్స్‌లో అగ్ని ప్రమాదం సంభవించడానికి కారణాలు తెలియరాలేదు. స్థానిక పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేశారు

# సినిమా



## ఆ అరుదైన వ్యాధితో బాధపడుతోన్న పుష్ప విలన్..



పేరుకు మలయాళ నటుడే అయినప్పటికీ తెలుగులోనూ ఫాహద్ ఫాజిల్ మంచి గుర్తింపు ఉంది. ముఖ్యంగా అల్లు అర్జున్ నటించిన పుష్ప సినిమాతో ఇక్కడి ఆడియెన్స్ కు బాగా చేరువైపోయాడు. ఇందులో ఫాహద్ పోషించిన భన్వర్ సింగ్ షెకావత్ పాత్ర అందరికీ గుర్తుండిపోతోంది. పుష్ప 2లోనూ ఈ పాత్రకు మరింత ప్రాధాన్యం ఉండనున్నట్లు తెలుస్తోంది. ఇక ఇటీవలే ఆవేశం సినిమాతో మరో బంపర్ హిట్ ను తన ఖాతాలో వేసుకున్నారీ నటుడు. ప్రస్తుతం మలయాళంలో స్టార్ యాక్టర్ గా వెలుగొందుతున్న ఫాహద్ ఫాజిల్ ఇటీవల తన వ్యక్తిగత జీవితానికి సంబంధించి ఒక ఆసక్తికరమైన విషయాన్ని బయటపెట్టాడు. ఇటీవల ఓ స్కూల్ ఓపెనింగ్ కు వెళ్లిన ఈ స్టార్ యాక్టర్ తనకు ఓ అరుదైన వ్యాధి ఉందని చెప్పి ఫ్యాన్స్ కు షాక్ ఇచ్చారు. కేరళలోని ఒక చిల్డ్రన్ రీ హాబిలిటేషన్ సెంటర్ ఓపెనింగ్ కి ముఖ్య అతిథిగా హాజరైన ఫాహద్ తాను %ూాణఎణ% వ్యాధి బారిన పడ్డానని చెప్పుకొచ్చాడు.అంటే అటెన్షన్ డెఫిసిట్ హైపర్ యాక్టివ్ డిసార్డర్ అని 41 ఏళ్ల వయసులో ఈ అరుదైన వ్యాధి బారిన పడ్డట్లు చెప్పుకొచ్చాడీ ట్యాలెంటెడ్ యాక్టర్. మరి దీనికి చికిత్స ఉంది అని అతనినే అడగ్గా.. చిన్నతనంలోనే బయట పెడితే క్యూర్ చేయచ్చని, కానీ తనకు 41 ఏళ్ల వయసులో బయటపడిందని తన పరిస్థితి గురించి చెప్పుకొచ్చాడీ స్టార్ యాక్టర్.వైద్య నిపుణుల ప్రకారం %ూాణఎణ% తో సతమతమయ్యే వారికి ఏ విషయంపైనా ఏకాగ్రత, ధ్యాస ఉండదు. హైపర్ యాక్టివ్, హైపర్ ఫోకస్, ఇంపల్సివిటీ లాంటి లక్షణాలు ఎక్కువగా కనిపిస్తాయి. వారే క్రియేటివ్ గా ఉండాలనుకుంటారు. సైకలాజికల్ గా ఎంతో ఒత్తిడిలో ఉంటారు. తీవ్ర ఇబ్బందులు పడుతుంటారని తెలుస్తోంది.

## ఐపీఎల్ అరుదైన క్లబ్‌లో అయ్యర్



ఐపీఎల్ పదిహేడో సీజన్‌తో శ్రేయస్ అయ్యర్ తన ట్రోఫీ కలను నిజం చేసుకున్నాడు. మే 26న చెపాక్ స్టేడియంలో కెప్టెన్‌గా తొలి ఐపీఎల్ టైటిల్ అందుకొని అరుదైన క్లబ్‌లో చేరాడు. ఐపీఎల్ చరిత్రలో ట్రోఫీ సాధించిన భారత ఐదో సారథిగా అయ్యర్ రికార్డు నెలకొల్పాడు. అతడి కంటే ముందు భారత క్రికెట్ దిగ్గజాలు మహేంద్ర సింగ్ ధోనీ, గౌతం గంభీర్, రోహిత్ శర్మ, హార్దిక్ పాండ్యా లు తమ జట్లకు ట్రోఫీ కట్టబెట్టారు.నాలుగేండ్ల క్రితమే అయ్యర్ సారథిగా తొలి ట్రోఫీని ముద్దాడేవాడే. 2020లో ఢిల్లీ క్యాపిటల్స్)ను ఫైనల్స్‌కు తీసుకెళ్లిన అయ్యర్‌కు షాకిస్తూ ముంబై టైటిల్‌ను ఎగరేసుకుపోయింది. అప్పుడు చేజారిన ట్రోఫీని ఇప్పుడు పదిహేడో సీజన్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్తరఫున గెలిచాడు. ఓ వైపు బీసీసీఐ సెంట్రల్ కాంట్రాక్ట్‌లో, టీ20 వరల్డ్ కప్ జట్టులో స్థానం కోల్పోయిన అయ్యర్ ఐపీఎల్ ట్రోఫీతో వార్తల్లో నిలిచాడు.

## కోహ్లీకి రెండో 'ఆరెంజ్ క్యాప్'.



ఐపీఎల్ పదిహేడో సీజన్‌లో పరుగుల సునామీ సృష్టించిన విరాట్ కోహ్లీ ఆరెంజ్ క్యాప్ అందుకున్నాడు. తద్వారా రెండుసార్లు నారింజ టోపీని గెలిచిన భారత క్రికెటర్‌గా విరాట్ రికార్డు నెలకొల్పాడు. కోహ్లీ తొలిసారి 2016లో ఆరెంజ్ క్యాప్ సాధించాడు.పదిహేడో సీజన్‌లో తొలి సెంచరీ బాదిన ఈ రన్ మెషీన్.. 5 హాఫ్ సెంచరీలతో 741 రన్స్ కొట్టాడు. వరల్డ్ క్లాస్ బ్యాటర్లు సైతం తడబడిన చోట కోహ్లీ తన మాస్టర్ క్లాస్ ఇన్నింగ్స్‌లతో ఫ్యాన్స్‌ను అలరించాడు. అయితే.. ఈసారైనా ఆర్సీబీకి ట్రోఫీ అందించాలనుకున్న అతడి కల మాత్రం నెరవేరలేదు.4 సెంచరీలు, 7 అర్ధ శతకాలు

ఐపీఎల్ ఆరంభ సీజన్ నుంచి రాయల్ చాలెంజర్స్ బెంగళూరుకు ఆడుతున్న కోహ్లీ 2016లో కెప్టెన్‌గా బరిలోకి దిగాడు. ఈ సీజన్‌లో ఆకాశమే హద్దుగా చెలరేగిన విరాట్ సెంచరీల మోత మోగించాడు. ప్రతి మ్యాచ్‌లో దంచికొట్టిన అతడు ఏకంగా 4 సెంచరీలు, 7 అర్ధ శతకాలు బాదేశాడు. 16 ఇన్నింగ్స్‌ల్లో 91.08 సగటుతో 973 పరుగులతో ఆరెంజ్ క్యాప్ విజేతగా అవతరించాడు. కోహ్లీ వీరోచిత బ్యాటింగ్‌తో ఆ ఏడాది ఆర్సీబీ ఫైనల్‌కు దూసుకెళ్లింది. కానీ, మరోసారి ఆఖరిమెట్టుపై తడబడింది. డేవిడ్ వార్నర్సారథ్యంలోని సన్‌రైజర్స్‌కు ట్రోఫీని సమర్పించుకొన్న బెంగళూరు జట్టు రన్నరప్‌గా ఇంటికి వెళ్లింది.

ఆరెంజ్ విజేతలు ఆరుగురు

ఐపీఎల్ చరిత్రలో ఆరెంజ్ క్యాప్ గెలిచిన భారత క్రికెటర్లు ఆరుగురు ఉన్నారు. వీళ్లలో మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్ తొలిసారి ఆ ఘనత సాధించాడు. ముంబై ఇండియన్స్‌కు ఆడిన సచిన్ 2010లో 618 రన్స్‌తో ఆరెంజ్ క్యాప్ అందుకున్నాడు. 2014లో రాబిన్ ఊతప్ప660 రన్స్‌తో ఆరెంజ్ క్యాప్‌ను తన్నుకుపోయాడు.

## థైరాయిడ్ సమస్యలు ఉన్నవారు ఈ ఆహారాలు తినకూడదు



ఆహారం సరిగా లేకపోతే చాలా సమస్యలు ఎదురవుతాయి. ఇటీవలి కాలంలో రక్తపోటు, గుండె సమస్య వంటి థైరాయిడ్ సమస్యలు కూడా పెరిగిపోతున్నాయి. థైరాయిడ్ సమస్య ఉన్నవారికి ఆహారం చాలా ముఖ్యం. కొన్ని ఆహారాలు తినాలి, కొన్ని ఆహారాలకు దూరంగా ఉండాలి. లేదంటే ఆరోగ్య సమస్య పెరుగుతుంది. ఇది బరువు తగ్గడం, నిద్రలేమి, దాహం, అధిక చెమట, బలహీనత, ఆందోళనకు కూడా కారణమవుతుంది. ఇది ఆరోగ్యంపై ప్రభావం చూపుతుంది. మరి థైరాయిడ్ ఉన్నవారు ఏ పదార్థాలు తినకూడదో తెలుసుకుందాం.క్యాబేజీ, క్యాలీఫ్లవర్: థైరాయిడ్ సమస్యలు ఉన్నవారు క్యాలీఫ్లవర్, క్యాబేజీని తినకూడదు. ఇందులోని గిటార్నాయిడ్స్ కంటెంట్ థైరాయిడ్ సమస్యల ప్రమాదాన్ని పెంచుతుంది.

సోయా ఉత్పత్తులు: టోఫు, సోయా పాలు, సోయాబీన్స్‌తో సహా సోయా ఉత్పత్తులు గోయిట్రోజెన్‌లు అనే సమ్మేళనాలను కలిగి ఉంటాయి. ఇది పెద్ద మొత్తంలో వినియోగించినప్పుడు థైరాయిడ్ హార్మోన్ ఉత్పత్తికి ఆటంకం కలిగిస్తుంది.

మాంసం: థైరాయిడ్ సమస్య ఉన్నవారు మాంసాహారానికి దూరంగా ఉండాలి. ఇది సంతృప్త కొవ్వు, కొలెస్ట్రాల్ స్థాయిలను పెంచుతుంది. థైరాయిడ్ రోగులకు ఇది మరింత హానికరం. ఇది శరీర ఉష్ణోగ్రత అసాధారణ స్థాయికి పెరుగుతుంది.

నట్స్: థైరాయిడ్ సమస్య ఉన్న కొందరికి గింజలను జీర్ణం చేయడం కష్టంగా ఉంటుంది. ఎందుకంటే వాటిలో ఆక్సలేట్, ఫైటేట్ ఎక్కువగా ఉంటాయి.

టీ లేదా కెఫిన్ ఉత్పత్తులు: టీ లేదా కెఫిన్ ఉత్పత్తులు థైరాయిడ్ గ్రంధిని ప్రభావితం చేస్తాయి. ఇది క్రమంగా మీ రక్తంలో థైరాయిడ్ స్థాయిని పెంచుతుంది. ఇది కొందరిలో గొంతు నొప్పిని కూడా కలిగిస్తుంది.

కొన్ని కూరగాయలు: టమోటాలు, మిరపకాయలు, వంకాయలు, బంగాళదుంపలు థైరాయిడ్ సమస్య ఉన్నవారికి పనికిరానివి. అందుకే థైరాయిడ్ సమస్యలు ఉన్నవారు వైద్యుల సూచనల మేరకు ఈ కూరగాయలకు దూరంగా ఉండటం మంచిది.

(నోట్: ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. నిపుణుల సలహాలు, సూచనల మేరకు అందించడం జరిగింది. ఏవైనా సందేహాలు ఉంటే నిపుణులను సంప్రదించాలని సూచిస్తున్నాము.)

## ఆరోగ్యానికి డబుల్ ధమాకా..



ఆధునిక కాలంలో ఎన్నో అనారోగ్య సమస్యలు వెంటాడుతున్నాయి. దీంతో చాలామంది ఆరోగ్యంపై దృష్టిసారిస్తున్నారు. ముఖ్యంగా ఆహారం విషయంలో జాగ్రత్తగా ఉంటున్నారు. తమ ఆహారాన్ని ఆరోగ్యకరంగా మార్చుకోవడానికి వివిధ రకాల ఎంపికలను అవలంబిస్తున్నారు. గోధుమ పిండి కాకుండా ఇప్పుడు చాలా మంది జొన్నలు, మినుములు, రాగుల పిండిని ఉపయోగిస్తున్నారు. ఈ సందర్భంలో, మరొక మంచి ఎంపిక కూడా చేరింది.. అదే.. కొబ్బరి పిండి..మీరు గోధుమ పిండితో చేసిన రోటీలను తింటూ ఉండవచ్చు.. కానీ మీరు ఎప్పుడైనా కొబ్బరి పిండితో చేసిన రోటీలను రుచి చూశారా?.. మస్త్ గా ఉంటాయని.. ఆరోగ్యానికి చాలా మంచిదని పేర్కొంటున్నారు.. కొబ్బరి పిండి గోధుమ పిండికి గ్లూటెన్ రహిత ప్రత్యామ్నాయంగా అభివృద్ధి చెందుతోంది. కొబ్బరి పిండిలో పోషకాలు పుష్కలంగా ఉన్నాయి.. ఇంకా అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. కొబ్బరి పిండి మీకు ఎలా ఉపయోగపడుతుందో ఇప్పుడు తెలుసుకోండి..

జీర్ణక్రియను మెరుగుపరచడానికి..

కొబ్బరి పిండిలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది . ఫైబర్ సరైన జీర్ణక్రియను నిర్వహించడంలో సహాయపడుతుంది.. మలబద్ధకం,తిమ్మిరి వంటి కడుపు సమస్యలను తగ్గించడంలో సహాయపడుతుంది.

బరువు తగ్గడంలో సహాయపడుతుంది..

బరువు తగ్గడానికి ప్రయత్నించే వారికి కొబ్బరి పిండి కూడా ప్రయోజనకరంగా ఉంటుంది. ఇందులో తక్కువ మొత్తంలో కేలరీలు, కొవ్వు ఉంటుంది. అలాగే అధిక మొత్తంలో ఫైబర్ ఉంటుంది, ఇది కడుపు నిండుగా ఉంచుతుంది.. ఇంకా ఆహారం తినాలనే కోరికను నియంత్రించడంలో సహాయపడుతుంది.

చక్కెర స్థాయిని నియంత్రిస్తుంది..

కొబ్బరి పిండిలో గ్లైసెమిక్ ఇండెక్స్ (జిఐ) తక్కువగా ఉంటుంది. అంటే అకస్మాత్తుగా రక్తంలో చక్కెర స్థాయిని పెంచదు. మధుమేహ రోగులకు ఇది ప్రయోజనకరంగా పరిగణిస్తారు.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9347445050,RNI APTEL/2012/45237..